


RNI: TELTEL12215

https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu

# ప్రభాత సూర్యుడు


నిజం దాగదు.. వార్త ఆగదు — జాతీయ తెలుగు దినపత్రిక

www.prabhathasuryudu.com

ప్రచురణ :తెలంగాణ , సంపాదకులు :చెరుకు ఉపేందర్ , ఆదివారం - 22 - సెప్టెంబర్ - 2024 ,
సంపుటి 02, సంచిక : 19, పేజీలు -4 వెల రూ.5/-

## హుస్సేన్ సాగర్ నుంచి ఖైరతాబాద్ గణపతి అవశేషాల తొలగింపు..

హైదరాబాద్: హుస్సేన్ సాగర్ నుంచి అవశేషాల తొలగింపులో భాగంగా మహా గణనాథుడి ఉక్కు మాతృకలను సిబ్బంది బయటకు వెలికితీశారు. నిన్న(శుక్రవారం) గణనాథుడి ఉక్కు మాతృకలను బయటకు తీశారు. ఈ నెల 17న హుస్సేన్ సాగర్ లో ఖైరతాబాద్ మహా గణపతి నిమజ్జన కార్యక్రమం జరిగిన సంగతి తెలిసిందే. 11 రోజుల పాటు లక్షలాది మందిని ఆశీర్వదించిన



2

## ఇండియా స్పేస్ స్టేషన్‌కు "భారతీయ అంతరిక్ష కేంద్రం"గా పేరు

భారతీయ అంతరిక్ష కేంద్రాన్ని మొదట రోబోట్లు ఆపరేట్ చేస్తాయి.. ఆ తర్వాత..: ఇస్రో చీఫ్ సోమనాథ్



2

## ఆ మూడు కుటుంబాల పాలన అంతమే ఈ ఎన్నికలు

శ్రీనగర్: జమ్మూకశ్మీర్ ఎన్నికలపై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఎన్నికలు రాహుల్ గాంధీ, మెహబూబా ముఫ్తీ, ఒమర్ అబ్దుల్లా అనే మూడు కుటుంబాల పాలనను అంతం చేయబోతున్నాయని పేర్కొన్నారు. ఈ మూడు కుటుంబాలే ఎన్నోఏళ్లుగా జమ్ముకశ్మీర్‌లో



2

## ఏచూరి హుందాతనం భవిష్యత్ నాయకులకు ఒక పాఠం..

2లో



- కడదాకా కమ్యూనిస్టుగా బతికిన ఆదర్శ నేత సీతారాం ఏచూరి
- మా బంధం రక్తసంబంధంగానే ఉంటుంది..
- ఎప్పుడు ఏ కండువా మారుస్తారో తెలియని ఫిరాయింపుల కాలంలో కడదాకా కమ్యూనిస్టుగా బతికిన ఆదర్శ నేత ఏచూరి

# దేశ ఐక్యతను బీజేపీ దెబ్బ తీయాలని చూస్తోంది

- జమిలి ఎన్నికల ముసుగులో కొందరు దేశాన్ని కబలించాలనుకుంటున్నారు
- జమిలి ఎన్నికలపై సీఎం రేవంత్ కీలక వ్యాఖ్యలు
- ఏచూరి చూపిన మార్గంలో జమిలి ఎన్నికలను అడ్డుకుంటాం.. పోరాడతాం
- జమిలి ఎన్నికలతో అధికారం కాపాడుకోవాలని బీజేపీ ప్రయత్నిస్తోంది.




హైదరాబాద్: ఒకే దేశం ఒకే ఎన్నిక విధానంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్ రవీంద్ర భారతిలో సీపీఎం జాతీయ కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి సంస్మరణ సభలో ఆయన పాల్గొన్నారు. సీతారాం ఏచూరి పుస్తకాన్ని ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. అనంతరం సీఎం మాట్లాడుతూ.. జమిలి ఎన్నికల ముసుగులో కొందరు దేశాన్ని కబలించాలనుకుంటున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఏచూరి లేకపోవడం తీరని లోటు. ఏచూరి చూపిన మార్గంలో జమిలి ఎన్నికలను అడ్డుకుంటాం.. పోరాడతాం అని అన్నారాయన. మిగతా..2లో

## ఈనెల 28న రాష్ట్రానికి రాష్ట్రపతి.. అధికారులతో సీఎస్ సమీక్ష..



హైదరాబాద్: ఈ నెల 28న తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పర్యటించనున్నారు. ఈ సందర్భంగా అధికారులతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి సమీక్ష నిర్వహించారు. చేపట్టాల్సిన ఏర్పాట్లపై చర్చించారు. రాష్ట్రపతి రాష్ట్రంలో ఒకరోజు పర్యటన సందర్భంగా ఉదయం నల్సార్ యూనివర్సిటీ ఆఫ్ లా స్నాతకోత్సవానికి హాజరవుతారని తెలిపారు. సాయంత్రం రాష్ట్రపతి నిలయంలో భారతీయ కళా మహోత్సవ్‌ను రాష్ట్రపతి ప్రారంభిస్తారని తెలిపారు. శాఖల మధ్య సంపూర్ణ సమన్వయం ఉండేలా ముందస్తుగా అన్ని ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రపతి నిలయంలో పాములు పట్టేవారిని నియమించాలని తెలిపారు. అలాగే రాష్ట్రపతి నిలయం పరిసర ప్రాంతాల్లో కోతుల బెడద, తేనెటీగలు వంటి వాటి నివారణకు ప్రత్యేక బృందాలను జీహెచ్ఎంసీ సమన్వయంతో నియమించాలని అటవీ శాఖను ఆదేశించారు. సందర్శనకు వెళ్లే అన్ని ప్రాంతాల్లో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ శాఖకు సీఎస్ ఆదేశాలు జారీ చేశారు.



2లో


## బాబూ.. నీ జీవితంలో ఆరోపణలే తప్ప నిరూపణలుండవు

**తిరుమల వెయ్యికాళ్ల మండపం ఎందుకు కూల్చావు.**
**విజయవాడలో 50కు పైగా గుళ్ళు ఎందుకు కూల్చావు.**
**దుర్గమ్మ గుడిలో క్షుద్ర పూజలు ఎందుకు చేసావు.**
**బూట్లు వేసుకుని ఎందుకు పూజలు చేస్తావు.**

ఢిల్లీ: చంద్రబాబు.. కలియుగంలో నీ అంత పాపం ఎవరూ చేసి ఉండరని మండిపడ్డారు వైఎస్సార్‌సీపీ ఎంపీ విజయసాయిరెడ్డి. అలాగే, చంద్రబాబు నిజంగా నిఖార్సయిన నాయకుడే అయితే తన ప్రశ్నలకు సమాధానం ఇవ్వాలన్నారు. ఈ క్రమంలో బాబుకు కొన్ని ప్రశ్నలు సంధించారు. ఎంపీ విజయసాయిరెడ్డి ట్విట్టర్ వేదికగా..'వైజాగ్ ఎంపీ భరత్, మంత్రి నారా లోకేష్.. తోడల్లుళ్లు కుమ్మక్కై రాజకీయ కక్షతో భీమిలిలో మా ప్రైవేట్ స్థలంలో ఈరోజు మళ్లీ రెండోసారి ప్రహరీ పగలగొట్టడం పిల్లచేష్టలుగా భావిస్తున్నా!. నారా చంద్రబాబు నాయుడు నివసిస్తున్న కృష్ణానది కరకట్టపై ఉన్న అక్రమ కొంపను ఆ చట్టం, ఆ నిబంధనల ప్రకారమే కూల్చమని పలుసార్లు విజ్ఞప్తి చేయడం జరిగింది. బుద్ధిహీనత వల్ల మీరు అది చెయ్యలేరు.

## తప్పుచేసిన ఏ ఒక్కరినీ వదిలిపెట్టం





**తిరుమల ఆలయం సెట్టింగ్ ను ఇంట్లో వేసుకున్న వారిని ఏమనాలి?**
**శ్రీవారి లడ్డూ తయారీకి రివర్స్ టెండర్లేంటి**
**శ్రీవారి లడ్డూ వివాదంపై చంద్రబాబు సీరియస్ వ్యాఖ్యలు**
**మంత్రులు, ఉన్నతాధికారులతో సమీక్ష**
**సమగ్ర నివేదిక ఇవ్వాలని టీటీడీ ఈవోకు ఆదేశం**

అమరావతి: మీడియాతో చిట్ చాట్ సందర్భంగా ఏపీ సీఎం చంద్రబాబు తిరుమల లడ్డూ వ్యవహారంపై స్పందించారు. తిరుమల శ్రీవారికి నైవేద్యం పెట్టే పరమ పవిత్రమైన లడ్డూ తయారీకి రివర్స్ టెండర్లేంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. టీటీడీ మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డికి జగన్ ఎలా సర్టిఫికెట్ ఇస్తారని చంద్రబాబు ప్రశ్నించారు. తిరుమల ఆలయం సెట్టింగ్ ను ఇంట్లో వేసుకున్న వారిని ఏమనాలి? అంటూ ఎత్తిపొడిచారు. ఆచారాలను, మిగతా..2లో


## మా సీఎం పరదాలు కట్టుకు తిరిగే సీఎం కాదు : నారా లోకేష్



అమరావతి: రాష్ట్రంలో కన్సల్టెంట్ ఫోరమ్ ఏర్పాటు చేయాలని నిర్ణయించాం.. దీనిపై వారం రోజుల్లో జీఓ ఇస్తాం అని పేర్కొన్నారు మంత్రి నారా లోకేష్. ఎన్ని ప్రభుత్వాలు మారినా గవర్నెన్స్ అనేది మారకూడదు. వైసీపీ ప్రభుత్వ నిర్ణయంతో పిపిఏ ల విషయంలో దెబ్బతిన్నాం. అయితే ఇప్పుడు 20 లక్షల ఉద్యోగాల కల్పనే మా ధ్యేయం అని లోకేష్ పేర్కొన్నారు. అలాగే ఏపీలో పెట్టుబడులు పెడితే ఇన్సెంటివ్స్ ఇస్తాం.. గతంలో పెట్టుబడి పెట్టిన వారికి కూడా ఇన్సెంటివ్స్ ఇస్తాం. ఒక యువ ఐఏఎస్ ను ఈడీబీ సీఈఓగా పెట్టాం అని లోకేష్ అన్నారు. అలాగే గత కొన్ని రోజులుగా రాష్ట్రంలో తీవ్ర చర్చగా మారిన తిరుపతి అంశంపై స్పందించిన లోకేష్.. గత ప్రభుత్వం లాగా సీక్రెట్ జీఓ లు మేం ఇవ్వడం లేదు. మా సీఎం చంద్రబాబు పరదాలు కట్టుకు తిరిగే సీఎం కాదు అన్నారు. అలాగే నేను ఛాలెంజ్ చేసి తిరుపతిలో 24 గంటలు ఉన్నా.. కానీ ఎందుకు వచ్చి నన్ను ఛాలెంజ్ చేయలేదు అని లోకేష్ అన్నారు.

## ఢిల్లీకి కొత్త ముఖ్యమంత్రిగా 'అతిషి' ప్రమాణ స్వీకారం

**కార్యకర్త నుంచి సీఎం పదవి వరకు.. ఢిల్లీ నూతన ముఖ్యమంత్రి 'అతిషి' ప్రస్థానం..**



న్యూఢిల్లీ : ఆప్ నాయకురాలు ఆతిశీ.. ఢిల్లీ ఎనిమిదో సీఎంగా శనివారం ప్రమాణస్వీకారం చేశారు. ఢిల్లీలోని రాజ్ నివాస్‌లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సెనా.. ఆతిశీ చేత ప్రమాణం చేయించారు. ఆతిశీతో పాటు గోపాల్ రాయ్, కైలాశ్ గెహ్లాట్, సౌరభ్ భరద్వాజ్, ఇమ్రాన్ హుస్సేన్, ముకేశ్ అహ్లావత్ మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. ఇందులో ముకేశ్ అహ్లావత్ దళిత ఎమ్మెల్యే కాగా, తొలిసారి మంత్రిగా ప్రమాణం చేశారు. ఢిల్లీ మద్యం విధానం కేసులో అరెస్టయిన కేజ్రీవాల్ ఇటీవల బెయిల్‌పై విడుదలైన సందర్భంగా సీఎం పదవికి రాజీనామా చేస్తానని ప్రకటించిన సంగతి తెలిసిందే. ఢిల్లీ ప్రజలు తాను నిజాయితీపరుడినని మిగతా..2లో

## తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంపై స్పందించిన రాహుల్ గాంధీ..



తిరుమల : తిరుమల శ్రీవారి మహాప్రసాదం లడ్డూ లో జంతువుల కొవ్వు కలిసిన కల్తీ నెయ్యి వాడినట్టు వచ్చిన ఆరోపణలపై కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ స్పందించారు. శ్రీవేంకటేశ్వర ఆలయంలో ప్రసాదం అపవిత్రమైందన్న వార్తలు కలకలం రేపుతున్నాయని ఎక్స్‌వేదిక ద్వారా ఆందోళన వ్యక్తం చేశారు. లార్డ్ బాలాజీ భారతదేశంలోనే కాక ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల మంది భక్తులకు ఆరాధ్యమైన దేవుడని అన్నారు. ఘటన జరుగడం ప్రతి భక్తుడిని కలవరపాటుకు గురి చేస్తుందని, ఈ వ్యవహారాన్ని క్షుణ్ణంగా పరిశీలించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

## తిరుమల లడ్డు వివాదం.. కీలక నిర్ణయం తీసుకున్న టీటీడీ

- తిరుపతి లడ్డు ప్రసాదం వివాదం ఎఫెక్ట్
- ప్రసాదం నాణ్యతపై రాజస్థాన్ ప్రభుత్వం ప్రత్యేక క్యాంపెయిన్
- రాష్ట్రంలోని ఆలయాల్లో ప్రసాదాన్ని పరీక్షించాలని రాజస్థాన్ నిర్ణయం
- ఎన్‌డీడీబీ సీఏఎల్ఎఫ్ ల్యాబ్‌లో ఇటీవల లడ్డు శాంపిల్స్ పరీక్ష
- డిసెంబర్ నాటికి తిరుమలలో ల్యాబ్ ఏర్పాటు




తిరుపతి: తిరుమల లడ్డూ వివాదం నేపథ్యంలో రాజస్థాన్ ప్రభుత్వం అప్రమత్తమైంది. రాష్ట్రంలోని ఆలయాల్లో సమర్పించే భోగం, ప్రసాదం నాణ్యతను పరీక్షించాలని ఫుడ్ సేఫ్టీ విభాగం సిద్ధమైంది. ఈ నెల 23 నుంచి 26 వరకు రాష్ట్రంలోని అన్ని ఆలయాలను తనిఖీ చేయాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా ప్రసాదం నమూనాలు మిగతా..2లో

## ప్రభాత సూర్యుడు లో వచ్చిన కథనానికి ఎట్టి కేలకు పడమట బజారు లో డ్రైనేజ్ కాలువలు



కల్లూరు **(ప్రభాత సూర్యుడు):** కల్లూరు మండల పరుధిలో పేరువంచ గ్రామ పంచాయతీ లో డ్రైనేజ్ లు క తేలిక పాటి వర్షాలకు కూడా పంట కాలవలా సీసీ రోడ్ల మీదకు నీరు, ఇళ్ల లో వాడిని మురికి నీరు వస్తున్నాయి అని ప్రభాత సూర్యుడు లో వచ్చిన కాదనానికి ఎట్టి కేలకు మోక్షం కలుగింది. గ్రామ పంచాయితీ లో సర్పంచ్ పదవి కాలం మూగయడం తో కొత్త గా సర్పంచ్ ఎన్నికలు జరగడానికి ఆలస్యం అవుతుంది అనీ ప్రభుత్వం స్పెషల్ అధికార పాలనా విధానం నడుస్తున్న తరుణం లో గ్రామ ల్లో సరి ఐనా నిధులు కొరత ఉన్నందున సమస్య ని తెలుసుకుని కార్యదర్శి పంచాయతీ సిబ్బంది ద్వారా పడమట బజారు లో డ్రైనేజ్ కాలువలు తీయిస్తున్న సందర్భంగా పడమట భాజరు నివాసులు ప్రజలు ఊపిరి పీల్చుకొన్నారు.ఈ కార్యక్రమం లో యమ్. పి.వో సురేష్ బాబు,పంచాయతీ కార్యదర్శి రాజు, పంచాయితీ సిబ్బంది గోపాల్ రావు, పుల్లారావు, వెంకటేశ్వర్లు, రామకృష్ణ, సురేష్పాల్గొన్నారు.

## పసుమర్తి ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ యూవ నాయకులు తుమ్మల యుగంధర్



కల్లూరు **(ప్రభాత సూర్యుడు):**మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్ రావు ఇటీవల అనారోగ్యం కారణం గా హైదరాబాద్ ప్రయివేట్ హాస్పటల్ నందు ట్రీట్మెంట్ పొంది కోలుకున్న అనంతరం కల్లూరు నివాసం కీ వచ్చి పసుమర్తి నివాసం లో కలుసుకుని ఆరోగ్యం వివరాలు తెలుసుకుని పరామర్శించిన రాష్ట్ర వ్యవసాయం శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు కూమారుడు డాక్టర్ తుమ్మల యుగంధర్ అయన వెంట జిల్లా కాంగ్రెస్ నాయకులు తో పాటుగా మండల కాంగ్రెస్ నాయకులు ఏనుగు సత్యం బాబు మండల ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## వెన్నవల్లి అంగన్వాడీ సెంటర్ నందు పోషణ్ అభియాన్ కార్యక్రమం




కల్లూరు **(ప్రభాత సూర్యుడు):** ఐ.సీ.డి.యస్ ప్రాజెక్టు చంద్రుపట్ల సెక్టార్ పరిధిలో వెన్నవల్లి పంచాయతీ నందు పోషణ మాసం కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఏసీడీపివో రత్తమ్మ




మాట్లాడుతూ గర్భిణీలు బాలింతలు పిల్లలు బలమైన పౌష్టికాహారం తీసుకోవాలని అందరూ కూడా ఆరోగ్య వంతులుగా ఉండాలని సూచించారు. అదేవిధంగా చెన్నూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తీవ్ర పోషణ లోపం ఉన్న పిల్లల్ని 20 మందిని డాక్టర్ సాకేత్ మరియు తబస్సుమ పిల్లలకి పరీక్షలు నిర్వహించి వారికి ఎన్.ఆర్.సి కి రిఫర్ చేసి మందులు ఇవ్వడం జరిగినది. అదేవిధంగా గర్భిణీలకు శ్రీమంతాలు, పిల్లకు అక్షరాభ్యాసాలు మరియు అన్నప్రాసాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ సుజాత పెద్ద కోరుకొండి సబ్ సెంటర్ ఏఎన్ఎం స్వరూపారాణి,టీచర్లు ఝాన్సీ,కమల, ఆశాలు,గర్భిణీ, పిల్లతల్లులు పాల్గొనడం జరిగినది.

## భారతీయ అంతరిక్ష కేంద్రాన్ని మొదట రోబోట్లు ఆపరేట్ చేస్తాయి.. ఆ తర్వాత..



**న్యూఢిల్లీ,:** భారత్ సొంతంగా నిర్మించనున్న అంతరిక్ష కేంద్రాన్ని మొదట రోబోట్లు ఆపరేట్ చేస్తాయని ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ తెలిపారు. ఇండియా స్పేస్ స్టేషన్‌కు "భారతీయ అంతరిక్ష కేంద్రం"గా పేరు పెట్టనున్నారు. 2035 నాటికి దీన్ని ప్రారంభించాలని భారత్ భావిస్తోంది. కేంద్ర ప్రభుత్వం కూడా దీనిపై ఇటీవలే ప్రతిపాదనను ఆమోదించింది. ఇందుకు సంబంధించిన డిజైన్ మాడ్యూల్స్‌కు ఆమోద ముద్ర వేయించుకునేందుకు ప్రస్తుతం ఇస్రో ఎదురుచూస్తోంది. తమ వద్ద అందుబాటులో ఉన్న ప్రయోగ సామర్థ్యాలతో ఇస్రో అంతరిక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేయనుంది. దీని గురించి సోమనాథ్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. "భారతీయ అంతరిక్ష కేంద్రాన్ని" మరింత రోబోటిక్‌గా ఉండేలా ప్లాన్ చేస్తున్నట్లు తెలిపారు. ఎందుకంటే, ప్రస్తుతం ఎంతో పనిని రోబోట్లే చేస్తున్నాయని చెప్పారు. మైక్రోగ్రావిటీతో ఉండే ప్రత్యేకమైన పర్యావరణంలో నిర్మించే అంతరిక్ష కేంద్రానికి ప్రయోగ పరికరాలను పంపించాల్సి ఉంటుందని తెలిపారు. మొదటి దశలో రోబోటిక్స్‌నే పంపుతామని, ఆ తర్వాత వ్యోమగాములతో సాధారణ మిషన్ ఉంటుందని చెప్పారు. మరోవైపు, 2028 నాటికి వీనస్ ఆర్బిటర్ మిషన్‌ను పూర్తి చేయాలని భారత్ భావిస్తోంది. ఇప్పటికే భారత్ మార్స్ ఆర్బిటర్ మిషన్‌ను విజయవంతంగా పూర్తి చేసింది. అయితే, శుక్రగ్రహం పరిస్థితులు భిన్నంగా ఉంటాయని సోమనాథ్ తెలిపారు అక్కడ ఇతర గ్రహాల కంటే వాతావరణ పీడనం అధికంగా ఉంటుందని అన్నారు. శుక్రుడి చుట్టూ చుట్టూ దట్టమైన మేఘాలు ఉంటాయని తెలిపారు. దీంతో కక్ష్య చుట్టూ ఉపగ్రహాన్ని పెట్టి అక్కడి వాతావరణ పరిస్థితులపై అధ్యయనం చేసి, గణాంకాలను రాబట్టడమే లక్ష్యంగా పెట్టుకున్నామని వివరించారు. కాగా, సునితా విలియమ్స్ అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి వెళ్లి అక్కడే చిక్కుకుపోయిన అంశంపై సోమనాథ్ స్పందిస్తూ.. బోయింగ్ స్టార్‌లైనర్ వ్యవహారం భారత గగన్‌యాన్ ప్రణాళికలపై ఎలాంటి ప్రభావమూ చూపలేదని స్పష్టం చేశారు.

## మా సీఎం పరదాలు కట్టుకు తిరిగే సీఎం కాదు



**అమరావతి,:** రాష్ట్రంలో కన్సల్టెంట్ ఫోరమ్ ఏర్పాటు చేయాలని నిర్ణయించాం.. దీనిపై వారం రోజుల్లో జీఓ ఇస్తాం అని పేర్కొన్నారు మంత్రి నారా లోకేష్. ఎన్ని ప్రభుత్వాలు మారినా గవర్నెన్స్ అనేది మారకూడదు. వైసీపీ ప్రభుత్వ నిర్ణయంతో పిపిఏ ల విషయంలో దెబ్బతిన్నాం. అయితే ఇప్పుడు 20 లక్షల ఉద్యోగాల కల్పనే మా ధ్యేయం అని లోకేష్ పేర్కొన్నారు. అలాగే ఏపీలో పెట్టుబడులు పెడితే ఇన్సెంటివ్స్ ఇస్తాం.. గతంలో పెట్టుబడి పెట్టిన వారికి కూడా ఇన్సెంటివ్స్ ఇస్తాం. ఒక యువ ఐఏఎస్ ను ఈడీబీ సీఈఓగా పెట్టాం అని లోకేష్ అన్నారు. అలాగే గత కొన్ని రోజులుగా రాష్ట్రంలో తీవ్ర చర్చగా మారిన తిరుపతి అంశంపై స్పందించిన లోకేష్.. గతత్వం లాగా సీక్రెట్ జీఓ లు మేం ఇవ్వడం లేదు. మా సీ ప్రభుత్వం లాగా సీక్రెట్ జీఓ లు మేం ఇవ్వడం లేదు. మా సీఎం చంద్రబాబు పరదాలు కట్టుకు తిరిగే సీఎం కాదు అన్నారు. అలాగే నేను ఛాలెంజ్ చేసి తిరుపతిలో 24 గంటలు ఉన్నా.. కానీ ఎందుకు వచ్చి నన్ను ఛాలెంజ్ చేయలేదు అని లోకేష్ అన్నారు.

# జమిలి ఎన్నికలపై విస్తృత చర్చ అవసరం!



'ఒకే దేశం-ఒకే ఎన్నిక' నిర్వహణ సాధ్యాసాధ్యాలపై మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ నేతృత్వంలో వేసిన కమిటీ ఇచ్చిన నివేదికను కేంద్ర కేబినెట్ ఆమోదించడంతో దేశవ్యాప్తంగా అన్ని రాజకీయ పార్టీలలో ఇప్పుడు రాజకీయ వేడి రాజుకుంటోంది. ప్రజాస్వామ్యవాదులు చర్చకు ఉపక్రమించగా, మేధావులలో మేథోమధనం మొదలైంది. కేంద్రం లోని ఎన్డీఏ ప్రభుత్వం శరవేగంగా జమిలి ఎన్నికల బిల్లుకు సిద్ధపడుతుండగా ప్రతిపక్షాలు మాత్రం ప్రజాస్వామ్య హక్కుల్ని కాలరాస్తున్నారని గగ్గోలు పెడుతున్నాయి. ఈ నేపథ్యంలో జమిలి ఎన్నికలు దేశానికి వరమా? శాపమా? పరిశీలిద్దాం. ఏకకాల ఎన్నికల ఆలోచన భారతదేశానికి కొత్తేమి కాదు. స్వాతంత్ర్యానంతరం మొదటి ఇరవై సంవత్సరాల పాటు పార్లమెంట్, రాష్ట్రాల అసెంబ్లీలకు సాధారణ ఎన్నికలు కలిపి జరిగాయి. అయితే, 1968-69లో కొన్ని రాష్ట్రాల అసెంబ్లీలు, 1970లో పార్లమెంట్ రద్దు కావడంతో 1971లో జరిగిన సాధారణ ఎన్నికల వల్ల ఈ ప్రక్రియకు విఘాతం కలిగింది. ప్రస్తుతం లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీలకు వేరువేరుగా ఎన్నికలు జరుగుతున్నాయి. ఐదేళ్ల పదవీకాలం పూర్తి కావడం, లేదా శాసన వ్యవస్థలు ముందస్తుగా రద్దు కావడం అనేది అన్ని శాసన వ్యవస్థలకు ఏకరీతిగా లేకపోవడం వల్ల కాలానుగుణంగా వేటికవే వేరువేరుగా ఎన్నికలు నిర్వహిస్తున్నారు. దేశంలో సగటున ఏడాదికి 5 నుంచి 7 అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. దీనివల్ల తలెత్తే సమస్యల కారణంగా రాష్ట్ర అసెంబ్లీకి, లోక్ సభకు ఒకేసారి ఎన్నికలు జరిగేలా వ్యవస్థను రూపొందించాలని ఎన్నికల సంఘం సూచిం చింది. 1999లో జస్టిస్ రెడ్డి నేతృత్వంలోని లా కమిషన్ కూడా ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించాలని సిఫార్సు చేసింది. 2015లో పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ 79వ నివేదిక సైతం ఏకకాల ఎన్నికల నిర్వహణకు తన మద్దతును పునరుద్ఘాటించింది. ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించాలనే ఆలోచనను 2016 లో ప్రధాని మోడీ మళ్లీ తెరపైకి తెచ్చారు. 2017లో ఏకకాల ఎన్నికలపై వర్కింగ్ పేపర్‌ను నీతి ఆయోగ్ తయారు చేసింది. ఒకేసారి ఎన్నికలు నిర్వహించే అవకాశం కోసం కనీసం ఐదు రాజ్యాంగ మార్పులు అవసరమని పేర్కొంటూ లా కమిషన్ కూడా 2018 ఆగస్టు 30న వర్కింగ్ పేపర్‌ను రూపొందించింది.

### వేరువేరుగా నిర్వహించడంతో..

దేశంలోని రాష్ట్రాలు అసెంబ్లీ గల కేంద్రపాలిత ప్రాంతాల్లో దాదాపు 4120 ఎమ్మెల్యేలు ఉన్నా రు. విడివిడిగా ఎన్నికలు నిర్వహిస్తే ఒక్కోసారి దాదాపు వందల కోట్లు ఖర్చు అవుతోంది. ఏర్పాట్లు, జీతాలు, సెక్యూరిటీల కోసం గణనీయమైన మొత్తంలో డబ్బు ఖర్చు చేయబడుతుంది. ఈగ్రాఫ్‌లో ఎన్నికల ఖర్చులు కొన్నేళ్లుగా పెరుగుతున్నట్లు చూపుతోంది. 2014 నుండి 2022 వరకు జరిగిన 50 అసెంబ్లీ ఎన్నికలకు ఏడు వేల కోట్లు ఖర్చయిందని కేంద్రం వెల్లడించింది. కాగా సెంటర్ ఫర్ మీడియా స్టడీస్ నివేదిక ప్రకారం, 2019 పార్లమెంట్ ఎన్నికల ఖర్చు రూ.60,000 కోట్లకు పెరిగిందని వెల్లడించింది. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజాప్రాతినిధ్య ప్రభుత్వాన్ని ఎన్నుకునే సమయంలో ఖర్చును పరిగణలోనికి తీసుకోరాదని, అధిక ఖర్చు వస్తుందని భావిస్తే ఐదు సంవత్సరాలకు బదులు పది, ఇరవై సంవత్సరాలకొకసారి ఎన్నికలు నిర్వహించవచ్చు కదా అని ప్రజాస్వామిక వాదులు వాదిస్తున్నారు.

### వరుస ఎన్నికలతో ప్రాజెక్టులకు అడ్డంకి!

ఎన్నికల సమయంలో చాలాకాలం పాటు పోలింగ్, భద్రతా సిబ్బంది నిమగ్నమవ్వడం వల్ల సమయం వృథా కావడమే కాకుండా ప్రభుత్వోద్యోగుల విధుల్లో తరచూ ఆటంకాలు ఏర్పడుతున్నాయి. దానికి తోడు నిరంతరం ఎక్కడో ఒకచోట ఎన్నికలు జరుగుతూ ఉండటం మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉండడంవల్ల ప్రజాసంక్షేమం కోసం కొత్త ప్రాజెక్టులు ప్రారంభించబడకపోగా జరుగుతున్న అభివృద్ధి పనులు నత్త నడకన నడుస్తున్నాయని వాదిస్తున్నారు. ఏకకాల ఎన్నికలు నిర్వహించడం వల్ల పాలనా దక్షత పెరగడమే కాకుండా ద్వేష పూరిత ప్రసంగాలు, హింస, ఇతర శాంతి భద్రతల సమస్యలలో గణనీయమైన తగ్గింపు ఉంటుందని ప్రభుత్వ వర్గాలు వాదిస్తున్నాయి. తరచూ ఎన్నికలు జరుగుతూ ఉన్నందున ఉచిత పథకాలకు రాజకీయ పార్టీలు పెద్దపీట వేస్తున్నాయి. ఓటర్లను ప్రలోభ పెట్టడానికి ప్రభుత్వాలు విధానపరమైన నిర్ణయాలు తీసుకుంటున్నాయి. దీంతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దిగజారుతున్నదని, కొన్నిసార్లు ఆర్థిక సంక్షో భంలో కూరుకుపోయే పరిస్థితి ఏర్పడుతున్నదని ఆర్థికవేత్తలు ఆందోళన చెందుతున్నారు.

### ఒకే పార్టీకి విజయావకాశాలు..

రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 83(2),172 వరు సగా లోక్‌సభ రాష్ట్ర శాసనసభల పదవీకాలాన్ని ఐదేళ్లుగా నిర్దేశిస్తున్నాయి. గడువు ముగియక ముందే అధికార పార్టీ విశ్వాసం కోల్పోతే మళ్లీ ఎన్నికలు వస్తాయా లేక రాష్ట్రపతి పాలన విధిస్తారా? అనేది తేల్చాలి. ఒకే సమయంలో ఎన్నికలు నిర్వహిస్తే ఎలక్ట్రానిక్ ఓటింగ్ యం త్రాలు, సిబ్బంది, ఇతర వనరుల లభ్యతతో పాటు, భద్రతాపరంగా సవాళ్లను సృష్టిస్తుంది. ఇంత పెద్ద కసరత్తును నిర్వహించడంలో ఎన్నికల కమిషన్‌కు ఇబ్బందులు ఎదురుకావచ్చు. ఆర్టికల్ 1 'యూనియన్ ఆఫ్ స్టేట్స్'గా పరిగణించబడుతునందున 'ఒకే' అనే ఊహ సమాఖ్య స్ఫూర్తికి విఘాతం కలిగిస్తుంది. జస్టిస్ బి.ఎస్ చౌహాన్ నేతృత్వంలోని లా కమిషన్ తన నివేదికలో రాజ్యాంగం యొక్క ప్రస్తుత నిర్మాణం ప్రకారం ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించడం సాధ్యం కాదని పేర్కొంది. అయితే ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించడం వల్ల గెలిచిన రాజకీయ పార్టీ లేదా కూటమి లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీలలో విజయం సాధించే అవకాశం 77% ఏర్పడుతుందని 2015లో ఐడీఎఫ్‌సీ ఇన్‌స్టిట్యూట్ నిర్వహించిన ఒక అధ్యయనం కనుగొంది.

### ఏకాభిప్రాయం ఉండాలి!

మానవులు ఆరోగ్యంగా ఉండాలంటే సమతు ల ఆహారం ఎలా అవసరం పడుతుందో ప్రజా స్వామ్య వ్యవస్థ పటిష్టంగా పరిపుష్టిగా ఆరో గ్యంగా ఉండాలంటే విభిన్న ఆలోచనలు ఉన్న బహుపాక్షిక రాజకీయ పార్టీలు ఆవశ్యకం. తద్వారా ప్రశ్నించే తత్వం బలపడి ప్రజాస్వా మ్యం బలోపేతం అవుతుంది. అందువల్ల 'ఒకే దేశం, ఒకే ఎన్నికలు' అమలు చేయాల్సిన అవసరం ఉందా లేదా? అని నిర్ణయించుకునే అవకాశం దేశం మొత్తానికి ఇవ్వాలి. ఏకకాల ఎన్నికల ఆవశ్యకత, దాని సాధ్యాసాధ్యాలపై అన్ని రాజకీయ పార్టీలు రాష్ట్రాల మధ్య ఏకాభిప్రాయం ఉండాలి. ఏకకాలంలో ఎన్నికలను నిర్వహించడం వల్ల కలిగే ప్రయోజనాలు, సవాళ్ల గురించి విస్తృత చర్చ జరగాలి.

# ఏపీ ప్రభుత్వం వందరోజుల ప్రోగ్రెస్ రిపోర్ట్

2024 ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించి. కూటమి అధికార పగ్గాలు చేపట్టి వంద రోజులు పూర్తయింది. కేంద్రంలో కూడా వంద రోజులైన సందర్భంగా మోదీ సమీక్ష చేపట్టారు. వందరోజుల్లో చేపట్టిన కార్యక్రమాలను ప్రజలకు వివరించేందుకు ప్రయత్నించారు. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో కూడా చంద్రబాబు ఇదే పని చేయబోతున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా నాలుగోసారి బాధ్యతలు స్వీకరించిన వెంటనే తిరుమలకు వచ్చిన చంద్రబాబు ఇక్కడినుంచే ప్రక్షాళన మొదలు పెడుతున్నట్టు ప్రకటించారు. ఆ క్రమంలోనే సీనియర్ ఐఏఎస్ అధికారి శ్యామల రావును టీటీడీ కార్యనిర్వహణాధికారిగా నియమించారు. పాలక వర్గ కూర్పు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ నియమకంపై అన్ని వర్గాలతో చర్చించి రాజకీయ పునరావాస కేంద్రంలా కాకుండా ఆధ్యాత్మికత సేవ దృక్పధంతో మెలిగే వారిని నియమించాలని కసరత్తు చేస్తోంది. బ్రహ్మోత్సవాల కంటే ముందే ఈ నియామకాలు చేపట్టవచ్చు.




### ఒక్కరోజులో పింఛన్ పంపిణీ పూర్తి!

ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంది. పింఛన్ నెలకు రూ.వెయ్యి (గతంలో రూ.3వేలును రూ.4వేలకు పెంపు) పెంచారు. పింఛన్ పంపిణీని దాదాపు ఒక్కరోజులోనే పూర్తి చేస్తున్నారు. అంటే దాదాపు 97శాతం నుంచి 99శాతం వరకు పూర్తిచేస్తున్నారు. అలాగే గతంలో వలంటీర్లతో పింఛన్లు పంపిణీ చేయిస్తే.. కూటమి ప్రభుత్వం గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగులతో పింఛన్లు పంపిణీ చేయిస్తోంది. వాలంటీర్లు లేకపోయినా సరే విజయ వంతంగా పింఛన్లను ఇంటింటికి పంపిస్తున్నామని ప్రభుత్వం చెబుతోంది. అయితే పంపిణీ విషయంలో కూడా ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకుంటోంది. అందుకే ఏదైనా నెలలో 1వ తేదీ సెలవు వస్తే.. ఒకరోజు ముందుగానే ఫించన్ పంపిణికీ చర్యలు చేపట్టింది.

### శ్వేత పత్రాల విడుదల..

ఈ ప్రభుత్వం అధికారం చేపట్టగానే రాష్ట్రంలో వివిధ రంగాల పరిస్థితి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి పోలవరం అమరావతి, ఇంధన విద్యుత్ రంగ సంక్షోభంపై శ్వేత పత్రాలు విడుదల చేయటం వెనుక నేపథ్యాన్ని పరిశీలిస్తే కుంటు బడిన ఆర్థిక పరిస్థితిని బేరీజు వేసి ఆదాయ వనరులను సమకూర్చుకునేందుకు వనరులను సమీకరణ మరియు సమీక్షకు అవకాశం కల్పించింది. పోలవరం అమరావతి వంటి భారీ ప్రాజెక్టులపై సమగ్ర వాస్తవిక నివేదికను కేంద్రానికి అందించడం ద్వారా బడ్జెట్ కేటాయింపులను పొందింది.

### ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రెండ్లీ స్టేట్‌గా

ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడుల పరంగా మళ్లీ మంచి వార్తలు వినిపిస్తున్నాయి. ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రెండ్లీ స్టేట్‌గా మారుతోందన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన వెంటనే కేంద్రం మచిలీపట్నంలో రిఫైనరీ ఏర్పాటు చేసే విషయాన్ని ప్రకటించింది. అక్కడ్నుంచి వరుసగా పెట్టుబడుల ప్రతిపాదనలు వస్తూనే ఉన్నాయి. తాజాగా గాంధీనగర్‌లో జరిగిన వాయు, సౌర విద్యుత్ సదస్సులో కూడా పలు కంపెనీలు పెట్టుబడులకు ఆసక్తి చూపించాయి. ఎక్కువ మంది తమకు రావాల్సిన పారిశ్రామిక రాయితీల గురించే ప్రస్తావిస్తున్నారు. గత ప్రభుత్వం ఒప్పందం ప్రకారం ఇవ్వాల్సిన రాయితీలను చాలావరకూ ఆపేసింది. కొన్ని పరిశ్రమలకు మాత్రమే ఇచ్చింది. చంద్రబాబు సీఎం అయిన వంద రోజుల్లో అనేక పెట్టుబడుల ప్రతిపాదనలు వచ్చాయి. వాటిలో సగం ప్రతిపాదనలు అమలు జరిగినా భారీ స్థాయిలో పారిశ్రామికీకరణ జరుగుతుంది. కేంద్రం పదిహేను వేల కోట్ల నిధులను ప్రకటించింది. డిసెంబర్ నుంచి అమరావతి పనులు ప్రారంభం కానున్నాయి. ఇప్పుడు మళ్లీ పెట్టుబడుల పరంగా ఏపీ అనుకూలమైనదిగా పారిశ్రామిక వేత్తలకు నమ్మకం వచ్చిందని భావిస్తున్నారు.

### అన్ని రంగాల్లో అగ్రగామి

గత 100 రోజుల ప్రభుత్వ పాలనను విశ్లేషిస్తే, ప్రభుత్వం సంక్షేమాన్ని అభివృద్ధిని సమపాళ్లలో ముందుకు తీసుకు వెళ్లడానికి ఓ కార్యాచరణ కృతనిశ్చయంతో పనిచేస్తోంది అన్నది నిజం. ఆర్థికంగా పుంజుకుంటూ ఆదాయ వనరులను అన్వేషిస్తూ క్రియాశీలకంగా ముందుకు వెళుతూ కేంద్రం నుంచి నిధులు, పారిశ్రామిక వేత్తల నుంచి పెట్టుబడులు ఆకర్షిస్తూ సహజ వనరులను పరిరక్షిస్తూ యువతలో నైపుణ్యాభివృద్ధికి దోహదమయ్యే విధివిధానాలను రూపొందిస్తూ ఉపాధి కల్పనపై దృష్టి సారించనుంది. అలాగే ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చటానికి సిద్దంగా వుంది. రాష్ట్రాన్ని ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేసి ప్రజలకు నమ్మకాన్ని కలిగించి అన్ని హామీలు నెరవేర్చగలననే భరోసా ఇవ్వనున్నది. ఒకవైపు రాష్ట్ర పాలనా యంత్రాంగాన్ని ప్రక్షాళన చేసి జవాబుదారీతనాన్ని, పాలనలో పారదర్శకతను తీసుకురావాలని కృషిచేస్తోంది. పాలనలో సాంకేతికతను చొప్పించి వేగాన్ని, గోప్యతను పెంచే చర్యల్లో భాగంగా ఈ కేబినేట్ - ఈ గవర్నెన్స్‌ను ప్రవేశపెట్టింది. ఇదే స్ఫూర్తి ఇదే ఒరవడి కొనసాగిస్తే అక్షర క్రమంలోనే కాక అన్ని రంగాలలో ఆంధ్రప్రదేశ్ అగ్రగామి కాగలదు.

# పేరువంచ గ్రామ పంచాయితీ కార్యాలయం ఫ్లోరింగ్ చెయ్యడం మరిచారు

కల్లూరు **(ప్రభాత సూర్యుడు):**మండల పరిధిలో పేరువంచ గ్రామ పంచాయతీ లో గతంలో పంచాయతీ ఆఫీస్ పాతది అవడం వల్ల నూతన పంచాయితీ కార్యాలయం నిర్మాణం చెప్పట్టినారు. పంచాయతీ కార్యలయం అసంపూర్తి గా పనులు కాకుండా అట్టి



నూతన కార్యలయం లోనే విధులు నిర్వహించడం జరుగుతుంది. పంచాయతీ కార్యలయం లో ఎటువంటి టాయిలెట్స్ కానీ నీటి సౌకర్యం కానీ లేదు అలాగే కనీసము గదు ల లో ఫ్లోరింగ్ కూడా చెయ్యలేదు. ఆ మొద్దు సిమెంట్ దుమ్ము లోనే కార్యదర్శి, మాజీ పంచాయతీ సర్పంచ్ పాలక వర్గం, మరియు ఇప్పటి ప్రత్యేక పంచాయతీ అధికారులు విధులు నిర్వహించడం గమనార్హం.అలాగే పంచాయితీ కార్యాలయానికి మాజీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సర్దార్ జలగం వెంగళ రావు పేరు పెట్టాలని అప్పటి



పాలకులు పంచాయితీ రాజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణ రావు కలిసి పేరువంచ పంచాయతీ కార్యాలయం కీ "జలగం వెంగళరావు పంచాయితీ కార్యాలయం "అనీ మంత్రి ఆర్డర్ జారీ చేసిన అప్పటి పరిస్థితి లు బట్టి పట్టించుకోలేదు. కనీసము ఇప్పటికి ఐనా



పంచాయతీ కార్యలయం అనే బోర్డు ఏర్పాటు చెయ్యాలి కనీసం ఇప్పటికి కూడా పేరువంచ పంచాయితీ కార్యలయం అని తెలిచేసే




నామ కర్ణ బోర్డు లేకపోవడం విశేషం. ఎందుకు ఈ అలసత్వం అధికారులు అలసత్వం కీ నిదర్శనం మా లేకపోతే పాలకులు అసమర్థత కీ నిదర్శనమా . ఇటీవల కల్లూరు మండల ఎంపీడీఓ చంద్రశేఖర్ పంచాయతీ కార్యలయం పరిశీలన చేసి అసంతృప్తి వ్యక్తం చేసి కనీసము గదులు లలో ఫ్లోరింగ్ మ్యాట్ లు ఐనా వేయించండి అని పంచాయతీ కార్యదర్శి కీ చూచించారు . కనీసము ప్రతి రోజు విధులు నిర్వహించే పంచాయతీ కార్యలయం మే అధ్వానంగా ఉంది ఇక ప్రస్తుతం ఊరు అభివృద్ధి గురించి ఎలా ఉంటుందో చేప్పనవసరం లేదు అనీ పంచాయతీ ప్రజలు అంటున్నారు.

## 20 లక్షల మందికి ఉద్యోగాలు కల్పిస్తాం



**అమరావతి,:** విజయవాడలో సీఐఐ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న మంత్రి నారా లోకేశ్ మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధే తమ లక్ష్యమని చెప్పారు. ఇందు కోసం భారత పరిశ్రమల సమాఖ్యతో కలిసి పనిచేస్తున్నట్లు చెప్పారు. ఏపీలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు అవకాశాలు ఉన్నాయన్నారు. వేగంగా అనుమతులు, యూనిట్ల ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం సహకారం అందిస్తోందని మంత్రి నారా లోకేశ్ చెప్పారు. ఏపీలో నిరుద్యోగులకు మంత్రి నారా లోకేశ్ గుడ్ న్యూస్ చెప్పారు. రాబోయే ఐదేళ్లలో 20 లక్షల మందికి ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఇక నెల రోజుల్లో ఎకనమిక్ డెవలప్‌మెంట్ బోర్డు ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. అలాగే పెట్టుబడుల కోసం మీ వద్దకే మేం వస్తామనీ.. నైపుణ్యం ఉన్న మానవ వనరులు కూడా ఏపీలో సిద్ధంగా ఉన్నట్లు సీఐఐ సమావేశంలో మంత్రి నారా లోకేశ్ చెప్పారు. అయితే.. పరిశ్రమల ఏర్పాటుకు రాష్ట్రంలో శాశ్వతంగా ఎకో సిస్టం ఉండాల్సిన అవసరం ఉందని అభిప్రాయ పడ్డారు. అప్పుడే పెట్టుబడులు కూడా సుస్థిరంగా వస్తాయన్నారు. గత ప్రభుత్వ హయాంలో సంప్రదాయేతర విద్యుత్ పీపీఏలు రద్దు అయ్యాయని మంత్రి నారా లోకేశ్ చెప్పారు. ఇది ఏపీకే కాదు యావత్ భారత దేశంపైనా ప్రభావం చూపిందని విమ. ఇది ఏపీకే కాదు యావత్ భారత దేశంపైనా ప్రభావం ర్శించారు. పెట్టుబడులకు ఎలాంటి ఆటంకాలు లేకుండా చూసేందుకు తమ ప్రభుత్వం గట్టి ప్రయత్నం చేస్తోందన్నారు.సూక్ష్మ,చిన్నమధ్యతరహా పరిశ్రమలకు ప్రోత్సాహంకల్పిస్తామని లోకేశ్ హామీ ఇచ్చారు.

## టీటీడీపై కొత్త పాలసీ సీబీఐ ఎంక్వైరీ: ముప్పేట దాడి






**అమరావతి,:** పవిత్రమైన తిరుమల శ్రీవారి లడ్డూ తయారీపై నెలకొన్న వివాదం.. చిలికి చిలికి గాలీవానగా మారింది. రాజకీయ దుమారాన్ని రేపుతోంది. రాష్ట్ర రాజకీయాల్లో నాయకుల మధ్య మాటల యుద్ధానికి తెరతీసింది. ఆరోపణలు- ప్రత్యారోపణలకు కారణమైంది. కలియుగ వైకుంఠంలా అలరారుతున్న, సాక్షాత్ శ్రీమహావిష్ణువే కొలువుదీరిన తిరుమలపై, అక్కడి పవిత్రతపై, స్వామివారి లడ్డూ ప్రసాదంపై వివాదం చెలరేగడం అటు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. కోట్లాదిమంది హిందువులు, శ్రీవారి భక్తుల మనోభావాలతో ముడిపడి ఉన్న అంశం కావడం వల్ల అటు జాతీయ మీడియా సైతం దీనికి అత్యధిక ప్రాధాన్యతను ఇచ్చింది. తిరుమల లడ్డూ ప్రసాదాన్ని నాసిరకంగా తయారు చేస్తోన్నారని, నాణ్యత రహితమైన వస్తువులను వినియోగిస్తోన్నారంటూ చంద్రబాబు రెండు రోజుల కిందట ఆరోపించిన విషయం తెలిసిందే. నెయ్యికి బదులు జంతువుల కొవ్వును వాడారంటూ.. గత వైఎస్ జగన్ ప్రభుత్వంపై ఘాటు ఆరోపణలు చేశారు. ఈ విమర్శలు- సరికొత్త వివాదానికి తెర తీసినట్టయింది. ఈ పరిణామాలపై మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ స్పందించారు. జంతువుల కొవ్వుతో శ్రీవారి లడ్డూను తయారు చేశారంటూ వస్తోన్న ఆరోపణల్లో గల వాస్తవాలను వెలికి తీయాల్సిన బాధ్యత తమ ప్రభుత్వంపై ఉందని అన్నారు. ఈ విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. ఈ అంశంపై సీబీఐతో దర్యాప్తు జరిపించాలనే డిమాండ్ ఉందని, దాని పట్ల సానుకూల నిర్ణయం తీసుకుంటామని లోకేష్ అన్నారు. సీబీఐతో విచారణ చేయించడంపై త్వరలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఓ స్టేట్‌మెంట్ ఇస్తారని స్పష్టం చేశారు. దోషులు ఎవరినీ వదిలిపెట్టబోమని హెచ్చరించారు. తిరుమలలో శ్రీవారి ప్రసాదాల తయారీ, టీటీడీ అనుసరిస్తోన్న విధానాలపై త్వరలోనే ఓ కొత్త పాలసీని తీసుకొస్తామని నారా లోకేష్ తెలిపారు. దీనిపై ఇప్పటికే కసరత్తు మొదలు పెట్టామని అన్నారు. రాత్రికి రాత్రి ఈ వ్యవస్థలో మార్పు రాబోదని, కొంత సమయంలో పడుతుందని వ్యాఖ్యానించారు. నెయ్యి కల్తీ జరిగిందనేది తేటతెల్లమైందని, ఇది ఆరోపణలుగా కొట్టిపారేయడానికి ఏముందని నారా లోకేష్ ప్రశ్నించారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండటానికి నిర్దుష్టమైన పాలసీని తీసుకొస్తామని చెప్పారు. జగన్ కంటే ముందు ఎంతోమంది ముఖ్యమంత్రులు వచ్చారని, ఎవరూ కూడా తిరుమల విషయంలో జోక్యం చేసుకోలేదని అన్నారు. ఈ అంశాన్ని డైవర్షన్ పాలిటిక్స్‌గా వైఎస్ఆర్సీపీ ఆరోపించడాన్ని నారా లోకేష్ తోసిపుచ్చారు. నెయ్యికి బదులుగా జంతువుల కొవ్వుతో శ్రీవారి లడ్డూ ప్రసాదాన్ని తయారు చేసినట్లు రిపోర్ట్ స్పష్టం చేస్తోందని, ఇందులో డైవర్షన్ పాలిటిక్స్ ఎక్కడ ఉందని ప్రశ్నించారు.

## సీఎం దిష్టి బొమ్మ దగ్ధం చేసిన ఏబీవీపీ నాయకులు..!



**హైదరాబాద్, :** రాజన్న సిరిసిల్ల జిల్లాలో సీఎం దిష్టి బొమ్మ దగ్ధం చేసారు ఏబీవీపీ నాయకులు. జిల్లాలో గురుకుల హాస్టల్స్ లో వరుస సంఘటనలపై నేతన్న విగ్రహం వద్ద దిష్టి బొమ్మ తో ర్యాలీ నిర్వహించి దిష్టి బొమ్మ దగ్ధం చేసిన ఏబీవీపీ నాయకులు సీఎం, ఆది శ్రీనివాస్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేసారు నాయకులు. గురుకుల పాఠశాలలలో నెల రోజులుగా నిత్యం ఏదో ఒక ఘటన జరుగుతుందని పట్టించుకొనే నాథుడు లేదని అవేదన వ్యక్తం చేశారు. తంగళ్ళపల్లి మండలం మండేపల్లి ట్రైబల్ వెల్ఫేర్ కళాశాలలో ఇటీవల విద్యార్థినిలను టీచర్ కొట్టడంతో వాళ్ళను సస్పెండ్ చేయడం జరిగిందని అన్నారు. ఇల్లంతకుంట మండల కేంద్రంలో ఒక విద్యార్థి పాము కాటు గురి కాగా, విర్ణపల్లి మండల కేంద్రంలో కేజీబీవీ పాఠశాలలో ఒక విద్యార్థిని హాస్టల్ భవనంపై దూకడంతో గాయాలు అవ్వగా, గంభీరావుపేట మండల కేంద్రంలో విద్యార్థినులపై లైంగిక వేదింపులు గురవుతున్నారు. జిల్లాలో ఉన్న హాస్టళ్లను పట్టించుకోని అధికారులు ఎక్కడ అని ప్రశ్నించారు. జిల్లాకు ప్రతినిత్యం వహిస్తున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వరుస సంఘటనలపై ఎందు రివ్యూ చేయలేదనీ ప్రశ్నించారు. విద్యార్థులు నెల రోజులుగా అనేక ఇబ్బందులు పడుతున్నారు. విద్యార్థులు వారి సమస్యలపై బయటకు చెప్పుకుంటే అధికారులు వారిని ఇబ్బందులు గురి చేస్తున్నారని అన్నారు. మేము అనేక సార్లు జిల్లాలో ఉన్న హాస్టల్స్ పై ఫిర్యాదులు చేసిన ప్రభుత్వంగాని అధికారులు ఎందుకు కాలయాపన చేస్తున్నారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం, అధికారులు విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని అన్నారు. రాష్ట్రానికి విద్య శాఖకు అసలు మంత్రి ఎందుకు లేరు అని ప్రశ్నించారు.

## అక్టోబర్ 1 నుంచి వివాద్ సే విశ్వాస్ 2.0 పథకం



**న్యూఢిల్లీ,:** ప్రత్యక్ష పన్ను వివాదాల్ని పరిష్కరించడానికి తీసుకొచ్చిన వివాద్ సే విశ్వాస్ 2.0 పథకం అమలు తేదీని కేంద్రం నోటిఫై చేసింది. అక్టోబర్ 1 నుంచి ఈ పథకం అమల్లోకి రానుందని శుక్రవారం వెల్లడించింది. ప్రత్యక్ష పన్ను అప్పీళ్ల సెటిల్‌మెంట్ కోసం ఈ ఏడాది జులైలో ప్రవేశపెట్టిన 2024-25 బడ్జెట్‌లో ఈ పథకం గురించి నిర్మలా సీతారామన్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ప్రత్యక్ష పన్నులకు సంబంధించి వివిధ న్యాయ వేదికల్లో రూ.35 లక్షల కోట్ల విలువైన 2.7 కోట్ల కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. ఈనేపథ్యంలో బడ్జెట్‌లో ఈ పథకాన్ని ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. పన్ను విధానాలను సరళీకరించడంతో పాటు, పన్ను చెల్లింపుదారులకు సంబంధించిన సేవలను మెరుగుపరిచి, చిక్కుముడులు తగ్గించాలని తాము ఆకాంక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. వివాద్ సే విశ్వాస్ 2.0కు సంబంధించిన నిబంధనలు, ఫారాలు వచ్చే వారం నుంచి అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందని డెలాయిట్ ఇండియా పార్ట్‌నర్ కరిష్మా ఆర్ ఫాటర్మేకర్ పేర్కొన్నారు. ప్రత్యక్ష పన్నులకు సంబంధించిన వివాదాలు/అప్పీళ్ల పరిష్కారం కోసం 2020లోనూ ఈ పథకాన్ని కేంద్రం తీసుకొచ్చింది. వివాద్ సే విశ్వాస్ పేరిట అమల్లోకి వచ్చిన ఈ స్కీమ్‌ను సుమారు లక్ష మంది పన్ను చెల్లింపుదారులు సద్వినియోగం చేసుకున్నారు. దీంతో రూ.75వేల కోట్లు ప్రభుత్వ ఖజానాకు సమకూరాయి. ఈనేపథ్యంలో 2.0కు కేంద్రం శ్రీకారం చుట్టింది. 2024 జులై 22 నాటికి సుప్రీంకోర్టు, హైకోర్టులు, ఆదాయపు పన్ను అప్పీలేట్ ట్రైబ్యునళ్లు, కమిషనర్లు/ జాయింట్ కమిషనర్ల వద్ద పెండింగ్‌లో ఉన్న పన్ను చెల్లింపులకు సంబంధించి వివాదాలు/ అప్పీళ్లను ఈ స్కీమ్ కింద పరిష్కరించుకోవచ్చు.

# టీచర్లంటే.. ఫలితాలు సాధించే యంత్రాలా



గురువు అంటే ధనాన్ని అనుగ్రహించే నిధి కాదు. దోషాలను తొలగించే పరిహారం అంతకన్నా కాదు. ఆశయాలకు అనుగుణంగా విద్యార్థిని తీర్చిదిద్దే బోధన నేర్పేది గురువు బాధ్యత. శిష్యుడి మనసులో ఎగసిపడే ఆలోచనలకు అడ్డుకట్టవేసే శోధన గురువు. ఆత్మను పరమాత్మతో అనుసంధానం చేసే సాధన గురువు. మనిషి పుట్టినప్పటి నుండి మరణించే వరకు ప్రతి అడుగులోనూ, ప్రతిక్షణంలోనూ నేర్చుకునే ప్రతి అంశం వెనుక గురువు గుప్తంగా ఉంటాడు. అటువంటి మహోన్నత ఉత్తమ గురువులను మనం ప్రత్యక్షంగా చూడగలిగేది తరగతి గదిలో మాత్రమే. ఆధునిక సాంకేతికత పరిజ్ఞానం ఎంత విస్తరించి తరగతి గదిలోకి ప్రవేశించినా అది గురువు ప్రత్యక్ష బోధనకు సరికాదన్న సత్యాన్ని మరువరాదు. అటువంటి ఉపాధ్యాయులు నేటి సమాజంలో అందరికీ టార్గెట్ అవుతున్నారనేది వాస్తవం. దానివల్ల ఉపాధ్యాయ వృత్తి గౌరవం, ఉపాధ్యాయుల ప్రతిభా విశేషాలు మసకబారిపోతున్నాయి. దీనికి కారకులు ఎవరు స్వాతంత్ర్యం అని స్పష్టంగా పలుకడం రాని కొంతమంది గల్లి నుండి ఢిల్లీ వరకు ఉన్న రాజకీయ నాయకులు తన మంది మార్బలంతో పాఠశాలను సందర్శించడం, బడి సమావేశాలకు హాజరవుతూ మీడియా ముందు అత్యుత్సాహం ప్రదర్శిస్తూ టీచర్లను నిలదీయడం వారికి పరిపాటిగా మారింది. అలా చేయడం తమ నాయకత్వానికి గొప్ప చిహ్నంగా వారు భావిస్తుంటారు. రాజకీయ నాయకులు పాఠశాలలను తప్పక సందర్శించాలి. అలాగే బడిలో జరిగే వివిధ కార్యక్రమాల్లో పాల్గొనాలి. కానీ టీచర్లను అందరి ముందు చులకనగా మాట్లాడటం సరికాదు. ఇట్లాంటి సంఘటనలు అక్కడక్కడా కనిపిస్తూనే ఉన్నాయి. కొంతమంది అధికారులు టీచర్లపై కర్ర పెత్తనం చేయడానికి తమకు ఈ హోదా లభించిందనే భావనతో వ్యవహరిస్తుంటారు. టీచర్లకు ఫలితాలు, టార్గెట్లను విధిస్తూ వారిని ఫలితాలను రూపొందించే యంత్రాలుగా మారుస్తున్నారు. పిల్లలకు చదువు రాకపోవడానికి టీచర్లే కారణమని స్టేట్మెంట్‌లు ఇస్తూ తాము చాలా స్ట్రిక్ట్ ఆఫీసర్లమని నిరూపించుకోవడానికి తాపత్రయ పడుతుంటారు.

### విద్యారంగంలో సరికొత్త మేధావులు..

ఈ మధ్య విద్యారంగంలో సరికొత్త మేధావులు అవతరించారు. వీరికి తరగతి బోధనానుభవం ఉండదు. కానీ టీచర్లు బోధన ఎలా చేయాలో చెబుతూ విద్యాధికారులకు ఉచిత సలహాలు ఇస్తూ వినూత్న కార్యక్రమాలను రూపొం దించి అమలు చేస్తుంటారు. వీరికి విద్యా మనోవిజ్ఞాన శాస్త్రంపై పూర్తిస్థాయి అవగాహన ఉండదు. వివిధ ప్రొఫార్మాలు నింపడం యాప్‌లలో అప్లోడ్ చేయడం వంటి వాటితోనే గొప్ప సంస్కరణలు తీసుకొచ్చామని, ఇప్పుడు పిల్లలకు చదువు బాగా వస్తుందనే ప్రచారం చేస్తుంటారు. సదరు మేధావులు పిల్లల్లో సృజనాత్మక శక్తి పెంపొందించాలని ఒకపక్క చెబుతూనే మరోపక్క టీచర్ ఏ పాఠం చెప్పాలి, ఎంతవరకు చెప్పాలి, ఎలా చెప్పాలో తెలుపుతూ ఇదే చెప్పండి, ఇంతే చెప్పండి, ఇలాగే చెప్పండి అంటూ టీచర్లకు బోధనలో స్వేచ్ఛ లేకుండా చేస్తున్నారు. ఉపాధ్యాయుల సృజనాత్మక ఆలోచన శక్తిని అణిచివేస్తున్నారు.

### క్లాస్ రూమ్‌లో పాఠం చెబితే...

శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం ఎంత పెరిగినా అది గురువుకు సాటిరాదనేది అక్షర సత్యం. కాలానుగుణంగా శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవడంలో తప్పు లేదు. తరగతి గదిలో విద్యార్థుల సామర్థ్యాలకు అనుగుణంగా పాఠ్యాంశాన్ని సులభతరం చేసి వారి మస్తిష్కాలలో నింపడానికి ఉపాధ్యాయులు విభిన్న పద్ధతులను అనుసరిస్తుంటారు. తరగతి గదిలో నలభై ఐదు నిమిషాల పాఠం బోధించడం ఆషామాషీ విషయం కాదు. తరగతి గదిలో విద్యార్థులందరికీ సామర్థ్యాలను అవగతం చేసుకుని బోధించాల్సి వస్తుంది. ప్రత్యామ్నాయం లేని జ్ఞానజ్యోతి గురువు.

### అంతా టీచర్లే చూసుకోవాలా?

చాలామంది తల్లిదండ్రులు మా పిల్లలను బడిలో చేర్పించాం ఇక మా పని అయిపోయింది అంతా టీచర్లే చూసుకోవాలి అన్నట్లు వ్యవహరిస్తుంటారు. అది సరికాదు. ఒక మొక్క ఎదగడానికి నీరు, తగినంత సూర్యరశ్మి ఇతర వనరులు ఎంత అవసరమో అలాగే విద్యార్థికి చదువు రావడానికి ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రుల పాత్ర కూడా ఉంటుందనే విషయం మర్చిపోతున్నారు. తల్లిదండ్రులు అతి గారాబం వల్ల పిల్లలు చెడిపోతున్నారనేది కఠోర సత్యం. మా పిల్లలు ఎలా ఉన్నా మాకు ఇష్టం, మీరు మాత్రం మా పిల్లల్ని ఏమీ అనకండి అంటూ టీచర్లను నిలదీసే తల్లిదండ్రులు ఎందరో ఉన్నారు. విద్యార్థికి చదువు రావడానికంటే ముందుగా క్రమ శిక్షణ ఉండాలి. క్రమశిక్షణ కోసం ఎక్కడైనా ఉపాధ్యాయులు కొంత కఠినంగా వ్యవహరిస్తే చాలు వెంటనే తల్లిదండ్రులు ప్రత్యక్షమై టీచర్లను నిందిస్తుంటారు. కొన్ని ఉపాధ్యాయ సంఘాల నాయకుల ప్రవర్తన కూడా టీచర్ల పరిస్థితి దిగజారడానికి కారణమవుతోంది. వీరు రాజకీయ పార్టీలతో, నాయకులతో అంటకాగుతూ వారి ముందు సాగిలపడటంతో టీచర్ల పట్ల చులకన భావం ఏర్పడుతుంది. అధికారుల మెప్పు కోసం మాట్లాడే టీచర్ల వల్ల కూడా సాటి టీచర్లు అవమానాల పాలవుతుంటారు.

### చులకన చేస్తూనే...

కర్ణుడు చావుకు అరవై శాపాలనట్లు ఇంతమంది కలిసి సభ్య సమాజంలో టీచర్లను చులకన చేసేందుకు ప్రయత్నిస్తూ, మరోపక్క ఉపాధ్యాయ దినోత్సవం నాడు మాత్రం టీచర్ల గొప్పతనం గురించి ఊకదంపుడు ఉప న్యాసాలు ఇవ్వడం విడ్డూరం. ఉపాధ్యాయుల ఆత్మగౌరవాన్ని, విలువలను కాపాడే కొంతమంది అధికారుల చర్యల వల్లనే ఇంకా కొంతమేరకు ఉపాధ్యాయులు ప్రతిష్ట నిలబడుతూ వస్తోంది, అలాగే తన చుట్టూ ఇంత వ్యతిరేకత ఆవహించి ఉన్నా వాటి మధ్యన నిలబడి తమ విధిని సక్రమంగా నిర్వహిస్తున్న ఆదర్శ ఉపాధ్యాయుల వల్ల కూడా ఉపాధ్యాయుల గౌరవం అక్కడక్కడ బతికే ఉన్నది. ఇన్ని ప్రయోగాలు, సమస్యలు అవస్థలు ప్రతికూలతల నడుమనే విద్యాబోధన చేస్తున్న ఉపాధ్యాయులకు శతకోటి వందనాలు.

# రాష్ట్రాల అస్తిత్వాన్ని కాపాడాలి..!

భారతదేశంలో సాంస్కృతిక భాష స్వేచ్ఛ భావాల ఉత్తేజాన్ని గూర్చి సెప్టెంబర్ 9వ తేదిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అమెరికా పర్యటనలో భాగంగా డల్లాస్ టెక్సాస్ ఇండియన్ అమెరికన్ కమ్యూనిటీ ఏర్పాటు చేసిన సమావేశంలో ఉపన్యసిస్తూ మూడు ముఖ్యమైన అంశాలని ప్రస్తావించారు. అందులో చాలా ప్రధానమైన అంశం భాషా రాష్ట్రాల అస్తిత్వంను గూర్చి భాషల అస్తిత్వం గూర్చి ప్రస్తావించారు. డా.బి.ఆర్.అంబేద్కర్ ఈ విషయంగా చాలా స్పష్టమైన అభిప్రాయాలను వ్యక్తీకరించారు. భాషా ప్రయుక్త రాష్ట్రాలపై ఆయన ఆలోచనలను డాక్యుమెంట్ చేస్తూ నూతన రాష్ట్రాలను ఏర్పాటు చేసే అధికారాన్ని రాజ్యాంగంలోని మూడవ నిబంధన పార్లమెంట్‌కు ఇచ్చింది. భాషా ప్రాతి పదికపై రాష్ట్రాలను పునర్ వ్యవస్థీకరించాలని ఎంతో డిమాండ్ ఉన్నా, అలా పునర్ వ్యవస్థీకరణకు సమయం లేనందున ఈ ఏర్పాటు చేశారు.

### పునర్వ్యవస్థీకరణ సంఘాన్ని ఏర్పరచి..

ఎడతెరపి లేని ఈ కోరికలను దృష్టిలో ఉంచుకుని పరిశీలించేందుకు ప్రధానమంత్రి రాష్ట్రాల పునర్ వ్యవస్థీకరణ సంఘాన్ని నియమించారు. ఆ సంఘాలు తన నివేదికలో ఈ దిగువ రాష్ట్రాల ఏర్పాటుకు సిఫార్సు చేసింది. ఈ సందర్భంగా పార్ట్ 'ఎ'లో ఆంధ్ర, అస్సాం, బీహార్, బొంబాయి, మధ్యప్రదేశ్, మద్రాసు, ఒరిస్సా, పంజాబ్, ఉత్తరప్రదేశ్‌లను పేర్కొన్నారు. పార్ట్ 'బి'లో హైదరాబాద్, జమ్మూకశ్మీర్, మధ్యప్రదేశ్, మైసూర్, పాటియాలా, రాజస్థాన్, సౌరాష్ట్ర, ట్రావెన్‌కోర్, కొచ్చిన్‌లను పేర్కొన్నారు. పార్ట్ 'సి'లో ఆజ్మీర్, భోపాల్, ఢిల్లీ, హిమాచల్ ప్రదేశ్, కచ్, మణిపూర్, త్రిపుర, వింధ్యప్రదేశ్‌లను పేర్కొన్నారు. ఆయా రాష్ట్రాల్లో ప్రధానంగా మాట్లాడుతున్న భాషలుగా తమిళం, మలయాళం, కన్నడ, తెలుగు, మరాఠీ, హిందీ, రాజస్థానీ, పంజాబీ, బెంగాలీ, అస్సామీ, ఒరియా, కశ్మీర్‌లుగా గుర్తించారు.

### రాష్ట్రాల మధ్య వ్యత్యాసం ఉన్నప్పటికీ..

డా.బి.ఆర్.అంబేద్కర్ భాషా రాష్ట్రాల వ్యక్తిత్వాన్ని గురించి వివరిస్తూ.."సమాఖ్య రాజ్యాంగం విజయవంతంగా పనిచేయడానికి రాష్ట్రాలు ఎక్కువగా సమతుల్యతలో ఉండడం అవసరమని నేను భావిస్తున్నాను. వ్యత్యాసం మరీ ఎక్కువగా ఉన్నట్లయితే అది అనుమానాల్ని, అసంతృప్తిని కలిగించడమే కాదు, ఫెడరల్ వ్యవస్థనే విచ్ఛిన్నం చేయగల శక్తులను సృష్టించి దేశ ఐక్యతకే ప్రమాదకారి అవుతుందని సర్వత్రా దీనిని స్పష్టంగా గుర్తిం చారు. అనేక ఫెడరల్ రాజ్యాంగాలలో జనాభా, వనరుల విషయాలలో రాష్ట్రాల మధ్య విస్తృత వ్యత్యాసం ఉన్నప్పటికీ, పెద్ద రాష్ట్రాల ప్రాబ ల్యాన్ని హద్దుల్లో ఉంచేందుకు జాగ్రత్త తీసుకున్నారు. ఆ విధంగానే అమెరికా సంయుక్త రాష్ట్రాలలో కూడా జాగ్రత్తలు తీసుకున్నారు. జనాభా వనరుల విషయంలో, ఆ రాష్ట్రాలు వ్యత్యాసాలతో ఉన్నాయి. ఉదాహరణకు జనాభా విషయంలో నెవాడా రాష్ట్రంతో పోలిస్తే న్యూయార్క్ రాష్ట్రం పెక్కు రెట్లు పెద్దది. అయినప్పటికీ రాజ్యాంగం సెనేట్‌లో ప్రతి రాష్ట్రానికి సమాన ప్రాతినిధ్యం కల్పించింది. అందుకే రాహుల్ గాంధీ అమెరికాలో మాట్లాడుతూ భాషా రాష్ట్రాల, వ్యక్తిత్వాలను కాపాడాలని చెప్పడం ఈనాటి చారిత్రక సందర్భంలో చాలా ముఖ్యమైన అంశం.




### లౌకికవాదాన్ని అణిచివేయాలని..

అలాగే డా. బి.ఆర్.అంబేద్కర్ ఇంకొక ముఖ్యమైన విషయాన్ని కూడా మన ముందుకు తెచ్చారు. మనం నేర్చుకునే భాషలోనే ముఖ్యమైన అంశాలున్నాయి. మత గ్రంథాలున్నాయి. హిందూ పురాణాలన్నీ సంస్కృతంలోనే ఉన్నాయి. బైబిల్ హిబ్రూ నుండి తెలుగులోకి వచ్చింది. ఖురాన్ ఉర్దూ, పార్శీల నుండి తెలుగులోకి వచ్చింది. అందుకే అవన్నీ కొందరే చదువుతారు. చాలామంది విని మతాల్లో చేరినవారే కానీ చదివినవారు కారు. అందువలనే ఈ మత గ్రంథాలు ఎక్కువ మందికి అర్థం కాదు. అందుకే దేశీయమైన పాటలు, మాటలు, మనిషిని ఉత్తేజపరుస్తాయి. భాషా రాష్ట్రాలపైన హిందీని రుద్దాల్సిన అవసరం లేదు. ఆసక్తి ఉన్నవారు అన్ని భాషలు నేర్చుకుంటారు. ఒక్క హిందీ కాదు జర్మనీ, చైనీ భాషలు కూడా నేర్చుకుంటారు. దక్షిణ భారతదేశ చరిత్ర చాలా ఉన్నతమైనది. చారిత్రక మూలాల్లోకి వెళితే మానవ పరిణామ శాస్త్రం, పురాతత్వ శాస్త్రం. భాషా శాస్త్రం సమన్వయంగా మనకి లభ్యమవుతాయి. పాతరాతి, కొత్తరాతి అవశేషాలు మనకు లభ్య మవుతున్నాయి. బీజేపీ, ఆర్ఎస్ఎస్ మతభావాలతో లౌకికవాదాన్ని అణచివేయాలని చూస్తున్నారని రాహుల్ గాంధీ చెప్పారు. కాంగ్రెస్, బీజేపీ, వామపక్షాలన్నీ రాజ్యాంగ స్ఫూర్తితో రాష్ట్రాల భాషా చరిత్ర సంస్కృతుల అస్తిత్వాన్ని కాపాడాల్సిన చారిత్రక సందర్భం ఇది. డా.బి.ఆర్.అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూర్తితో భారతదేశ సమైక్యతను రాష్ట్రాల భాషా, చరిత్రల అస్తిత్వాన్ని అందరూ కలిసి కాపాడుకుంటారని ఆశిద్దాం. ఆ దిశగా నడుద్దాం.

# చెరువులకు.. గత వైభవం రానుందా?



ఒకప్పుడు చెరువులు, కుంటలతో కళకళలాడే హైదరాబాద్ నగరంలో నేడు చిన్నపాటి వర్షానికే ప్రధాన మార్గాలు సహా కొన్ని బస్తీలు, కాలనీల్లో, లోతట్టు ప్రాంతాలు జలమయమవుతున్న సంగతి మనందరికీ తెలిసిందే. లోతట్టు ప్రాంతాలు వరదకు గురికాకుండా జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, జలమండలి సమన్వయంతో సరైన ప్రణాళిక సిద్ధం చేసి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదు. నగరంలో ఆదాయంపైనే దృష్టి సారించి మౌలిక వసతుల పెట్టుబడులను పట్టించుకోకపోవడంతో పరిస్థితి రోజురోజుకూ దిగజారుతోంది. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా డ్రైనేజీ వ్యవస్థను పునరుద్ధరించడంలో ప్రభుత్వాలు విఫలమవడం ఒక కారణమైతే చెరువులను ఆక్రమించి, నాలాలను మూసేసి అక్రమంగా నిర్మాణాలు చేపట్టడం మరో ప్రధాన కారణం. హైరాబాద్‌లో ఈ సమస్యకు ప్రధాన కారణం ఏమిటి? హైదరాబాద్ వరదలకు ప్రభుత్వాలు ఎందుకు శాశ్వత పరిష్కారం చూపలేకపోతున్నాయి? హైదరాబాద్ చరిత్ర తెలిస్తే తప్ప వీటన్నింటికీ సమాధానం తెలుసుకోవడం కష్టమవుతుంది.

వందలాది చెరువుల్లో మిగిలినవెన్ని?

16, 17 శతాబ్దాలలో కుతుబ్ షాహీ కాలంలో హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో వెయ్యికి పైగా చెరువులు, కుంటలు ఉండేవి. 1970 నుంచి చెరువులు ఒక్కొక్కటిగా ఆక్రమణలకు గురవుతూ కనుమరుగవుతున్నాయి. ఒకప్పుడు హైదరాబాద్‌కు అనేక నీటి వనరులు ఉండేవి. కానీ వాటిలో 70 నుంచి 50 మాత్రమే నేడు మనుగడలో ఉన్నాయి. తీగల కుంట, సోమాజిగూడ ట్యాంక్, మీర్ జుమ్లా ట్యాంక్, పహార్ తీగల్ కుంట, కుంట భవానీ దాస్, నవాబ్ సాహెబ్ కుంట, అఫ్జల్‌సాగర్, నల్లకుంట, మాసబ్ ట్యాంక్ మొదలైనవి పూర్తిగా కనుమరుగవగా, మనుగడలో ఉన్న కొన్ని చెరువులు చిన్న చెరువులుగా, మురికి కాల్వలుగా కుంచించుకుపోయాయి.

అడుగంటిన భూగర్భ జలాలు..

హైదరాబాదీల దాహార్తిని తీర్చేందుకు హుస్సేన్‌సాగర్, ఉస్మాన్ సాగర్‌తో పాటు మరెన్నో చెరువులను నీటి వనరులుగా ఉపయోగించేవారు. ఒకప్పుడు హైదరాబాద్‌లో నీటి సమస్య లేదు. ఎప్పటినుండైతే చెరువులు, కుంటలు అక్రమాలకు గురవుతున్నాయో అప్పటినుండి నగరంలో తీవ్ర మంచినీటి సమస్య ఏర్పడుతోంది. గత కొంతకాలం నుంచి ఎండాకాలం వచ్చిందంటే ట్యాంకర్లతో వాటర్ తెప్పించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. నగరం లోపల, పరిసర ప్రాంతాలలో చెరువులు కుంటలు లేకపోవడంతో వర్షపు నీరు భూమిలోకి ఇంకకపోవడం, వృథాగా మూసినదిలో కలవడం వల్ల భూగర్భ జలాలు అడుగంటుతున్నాయి.

హుస్సేన్‌సాగర్ మురుగు సరస్సు!

ఒకప్పుడు హుస్సేన్‌సాగర్ చెరువు తవ్వకం పూర్తయినా నీరు నిండకపోవటంతో మూసీనదికి అనుసంధానం చేశారు. నేడు నగరంలోని కొన్ని ప్రాంతాల నుండి వచ్చే మురుగునీరు పరిశ్రమల నుండి వచ్చే కలుషిత వ్యర్థ జలాలు హుస్సేన్ సాగర్ సరస్సులోకి వచ్చి చేరుతుండడం వల్ల మురుగు వాసనతో నగర వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చెరువుల సంరక్షణ బాధ్యతను రాజకీయ నేతలు విస్మరించి వాటిని యథేచ్ఛగా ఆక్రమించుకుని కోట్లాది రూపాయలు ఆర్జిస్తున్నారు. అందుకే హైదరాబాద్‌లో చినుకుపడగానే వరద ఎక్కువై కాలనీలు మునిగిపోతున్నాయి. ఇలాంటి సమయంలో నాళాలకు మరమ్మతులు చేయకుంటే భవిష్యత్తులో నగరానికి ప్రమాదం తప్పదని పర్యావరణవేత్తలు హెచ్చరిస్తున్నారు. హైదరాబాద్‌లో వరదల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించిన తెలంగాణ ప్రభుత్వం ఆక్రమణలు తొలగించి చెరువులను పరిరక్షించడమే పరిష్కారమని భావించింది. నగరంలోని చెరువులను పునరుద్ధరించేందుకు 'హైడ్రా' (హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్) వ్యవస్థను తీసుకొచ్చారు.

కబ్జాకు గురైన చెరువులు..

నగరంలో చెరువులు చూద్దామన్నా కనిపించకపోవడం అంతేకాకుండా అవన్నీ ఇప్పుడు కాలనీలుగా మారడం అత్యంత ఆశ్చర్యం కలిగిస్తుంది. గ్రేటర్‌లో చెరువుల ఆక్ర మణ యథేచ్ఛగా సాగుతూనే ఉంది. అందుకు కార ణం గా నగరంలో చిన్న వర్షం కురిసినా వరద పోటెత్తుతోంది. ఈ సమస్య పరిష్కారం కోసం తెలంగాణ ప్రభుత్వం భవిష్యత్ తరాలకు భద్రత కల్పించే లక్ష్యంతో హైడ్రాను ఏర్పాటు చేసి ఎంతటివారినైనా ఉపేక్షించకుండా అక్రమంగా నిర్మించిన కట్టడాలను కూల్చివేస్తోంది.

హైడ్రా కూల్చివేతలు..

హైడ్రా నగరంలోని పలు ప్రముఖ నిర్మాణ సంస్థలకు ఆక్రమణలపై నోటీసులు జారీ చేసింది. హెచ్చరికలు చేసినా, నిర్మాణాలు చేస్తున్నా వాటిని కూల్చివేస్తోంది. హైడ్రా ఇప్పటివరకూ మొత్తం 111 ఎకరాల చెరువుల భూములను కాపాడినట్లు ప్రభుత్వానికి ఇచ్చిన నివేదికలో పేర్కొంది. అత్యధికంగా అమీన్‌పూర్ లేక్ 51.78 ఎకరాలు, బుమ్రాక్ దౌలా 12 ఎకరాలు, సున్నం చెరువు 10 ఎకరాలు, గండిపేట్ లేక్ 8.75 ఎకరాలు, గండిపేట్ చిల్కూర్ 6.5 ఎకరాలతో పాటు మొత్తం 23 ప్రాంతాల్లో భూములను స్వాధీనం చేసుకున్నట్లు స్పష్టం చేసింది. హైడ్రా ఇప్పటి వరకు మొత్తం 262 నిర్మాణాలు కూల్చివేయగా.. ఒక్క అమీన్‌పూర్ చెరువులోనే 51.78 ఎకరాల్లో 24 నిర్మాణాలను కూల్చివేసింది. సున్నం చెరువులో 42 నిర్మాణాలు కూల్చివేయగా.. కత్వా చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్‌లో 2.5 ఎకరాలు రికవరీ అయింది. కత్వా చెరువులో 13 విల్లాలు కూల్చివేసింది. గండిపేట్ చెరువులో చిలుకూరు వద్ద మరో 6.5 ఎకరాలు, తుమ్మిడికుంట చెరువులో 4.9 ఎకరాలు రికవరీ చేసినట్లు హైడ్రా వెల్లడించింది.